


మెల్లిగా గేటు తీసిన చప్పుడు, దానివెంట అతి మృదువైన పాదాల సవ్వడి, తలుపులువేసుకుని బెడ్‌రూంలో తీరిగ్గా పడుకుని చదువుకుంటున్న శారదకి సిక్స్త్ సెన్స్‌లో ఎవరో గేటు తీసుకుని వస్తున్నారని తెలిసింది. మనస్సంత గేటు తీసుకుని నడచి వస్తోన్న ఆ 'మనిషి' మీదే వుంది.

భర్త ఆఫీసుకి, పిల్లలు స్కూళ్ళకి వెళ్ళిపోయాక యింటి పనిని చకాచకా ముగించుకుని వచ్చి బెడ్ నాశ్రయించటం శారదకి అలవాటు. ఆమె పగలు నిదురపోదు. ఏదో ఒకటి చదువుతూ నాల్గింటికి పనిమనిషి, పాలమనిషి పిలిచేదాకా గడపటం ఆమెకి అలవాటు.

మెల్లిగా తలుపుపై వేలి చివర్లు చేస్తోన్న మృదు ధ్వని. పుస్తకంలో పేజీ గుర్తుగా పెట్టుకుని, మూసేసి టేబిల్‌పైపెట్టి లేచింది శారద.

"ఈ వేళకానివేళ వచ్చేదెవరు?" అనుకుంది ఆమె. హాల్లో గోడకున్న గడియారం రెండూ యాభైని చూపుతోంది. పక్కవీధిలోని ఇంగ్లీష్ లెక్చరర్ భార్య పద్మ ఈ వేళప్పుడు రాదు. రామనాథ్‌గారు కాలేజీకి వెళ్లాక మేటినీ



# నన్ను ప్రేమించనీ...

యామినీ సరస్వతి

తయారై వెళ్ళేటట్టయితే రెండులోనూనే వస్తుంది. బాలచంద్రంగారి భార్య లలిత అయితే పన్నెండింటికివస్తుంది. ఆవిడ ఎప్పుడు వచ్చినా షాపింగ్ కే వస్తుంది. మిసెస్ బ్రహ్మానందం మార్కెట్ కోసం వస్తుంది ఉదయం పూట!

మరింకెవరు!

తలుపు తీయటానికి నడిచిన రెండు నిమిషాలూ ఆమె మనస్సు ఆలోచిస్తోనే వుంది, గడియ తీయబోతూ ఒక్క క్షణం ఆగి, తలుపు తెరిచింది. ఎదురుగా నుంచున్న ఇరవై అయిదేళ్ల అమ్మాయిని చూసీ చూడగానే ఆమె మనస్సులో ఏదో ఒకవిధమైన ఆత్మీయతాభావం కదలాడింది. తొలి చూపులోనే ఆమెపై స్నేహభావం ఏర్పడింది.

"నమస్కారం!"

మృదువుగా నాజూగ్గా చేతులు జోడించి, వీణ పంచమస్వరం మీటినట్టుగా అంది. కొందరు మాట్లాడితే నిశ్శబ్దం బరువెక్కుతుంది. మరికొందరు నోరువిప్పితే శబ్దం ప్రాధాన్యమవుతుంది. ఇలాంటివాళ్ళు నోరువిప్పితే శబ్దంలో నిశ్శబ్దం అయింకా, దానికో నాదాన్ని, శోభని చేకూర్చుతుంది.

చప్పున "నమస్తే! లోపలికి రండి!" అంది శారద చిరునవ్వుతో

"లోపలికి రావా?"

"రామ్మా!" పెరిగిన ఆత్మీయత పలుకునే మార్చింది.

ఆ గడప దాటుతూ వుంటే స్వర్గంలో అడుగుపెట్టినట్టుగా వుంది ఆమెకి, తన స్వంత యింటికి వచ్చినట్టుగా అనిపించింది. ఎన్నో సంవత్సరాలు తప్పిపోయి అనుకోకుండా మళ్ళీ తన యింటికి వచ్చేస్తోన్నట్టుగా ఫీలైంది.

హాల్లోకి రాగానే "కూర్చోమ్మా!" అంది శారద సోఫా చూపుతూ, ఆమె కూర్చుంది.

చుట్టూ పరిశీలనగా చూసింది. మధ్యతరగతిలో మేలిరకం వారి యిల్లు!

నీట్ గా .... శుభ్రంగా .... ఇల్లాలి, యజమాని అభిరుచిని తెలియజేసినట్టుగా వుంది.

"నీ పేరేమిటమ్మా?"

ఆ అమ్మాయి నవ్వింది జవాబుగా. చెప్పటమే తన డ్యూటీ అన్నట్టుగా, నవ్వే తన ధ్యేయం అన్నట్టుగా.

"ఎంత బాగా నవ్వుతుంది!" అనుకుంది శారద. కొందరు నవ్వితే వెన్నెల విసిరినట్టుగా. పూలు కురిసినట్టుగా వుంటుంది.

"నా పేరు వెన్నెల!" మళ్ళీ నవ్వుతూనే జవాబు యిచ్చింది. శారద కూడా నవ్వేసింది. జీవితంలో తృప్తి తప్ప, అసంతృప్తి, కోపం, దుఃఖం, బాధ ఎరుగని యిల్లాలు ఎలా నవ్వుతుందో అలా నవ్వింది.

"అవునండి! జ్యోత్స్న .... అంటే వెన్నెలే కదా! మా వాళ్ళు నా పేరు సంస్కృతంలో పెట్టారు .... నేను తెలుగులో చెప్పుకుంటున్నాను!"

"బావుందమ్మా .... నువ్వేం చదివావు?"

"తెలుగెమ్మే నండీ మొదట .... తర్వాత ఇంగ్లీషు ఎమ్మే కూడా చేశాను. రెండింటిలోనూ ఫస్ట్ క్లాస్. అయితేనేం నాకు ఉద్యోగం దొరకలేదు ఎక్కడికి వెళ్ళినా థర్డ్ క్లాస్ వాళ్లే వచ్చేవాళ్ళు. రిజర్వేషన్ లో ఛాన్స్ కొట్టేశారు ..." కొద్దిగా నిరాశగా అంది.

"మీరు బాగా పాడతారట కదా?" హఠాత్తుగా అడిగింది జ్యోత్స్న. ఉలికిపడింది శారద! అవును. తను బాగా పాడుతుంది. ఒకప్పుడు వీణ కూడా అద్భుతంగా వాయించేది. కచ్చేరీలు చేయకపోయినా కాలేజీ ఫంక్షన్సులో వాయించింది. నలుగురు కూడిన చోటల్లా పాడేది. కానీ పెళ్ళయిపోయాక అన్ని మూలపడ్డాయి పెళ్ళి చూపుల్లో పాడింది. తొలిరాత్రి పాడింది, మళ్లీ సంసార సంగీతం తప్ప పాడే అవసరం, పాడుకునే అవకాశం ఎక్కడుంది? తన తొలి రోజుల్లో తన గొంతు అప్రయత్నంగా విడివడేది. పనిచేస్తున్నా, స్నానం చేస్తోన్నా రాగజరులు తమంతట తాము తూకుతూ వచ్చేవి. అత్తగారు, ఆడుబిడ్డలు, మరుదులు, మరదళ్ళు, బావగారు, అక్కయ్య, ఆమె సంతానం యిల్లంతా రణగొణ ధ్వనులు నిండేవి. పది తర్వాత పడకగది చేరితే జీవన సంగీతం తప్ప సంగీతానికి అవకాశం ఎక్కడిది? ఆయన ఏనాడూ తనని నోరువిప్పి పాడమని అడగలేదు .... తన కదో బాధగా వుంటుంది. కానయితే బాధకి అలవాటు పడినట్టుగా యిప్పుడు అది ఒక బాధగా అనిపించటం లేదు —"

"ఒక కృతి పాడండి!"

ఆలోచనలు తెగిపోయాయి. ఆ అమ్మాయి వైపు చూసింది. జాలిగా అంది. "ఇరవయ్యేళ్ళయిందమ్మా! పాట్టం మరచిపోయాను!" అంది. ఎన్నడూ లేనిది శారద కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"భలేవారే! జీవితంలో ఒక్కసారి నేర్చుకుంటే మళ్ళీ మరచిపోతామా! గొంతు విప్పండి! మీ మాటలకే సంగీతం వున్నట్టుగా వుంది. మీరు పాడితే యింకా మధురంగా వుంటుంది!"

వేసవి ఎండలకి మంచు మెల్లమెల్లగా కరిగినట్లుగా జ్యోత్స్న మాటలకి శారద మనస్సు ఆమె వైపు ఆకర్షితమవుతోంది.

"ఐ లవ్ యూ మేడమ్! నాకు సంగీతం అన్నా నాట్యం అన్నా చాలా యిష్టం! లలిత

కళలంటే ప్రాణం పెడతాను. అందుకే రంటే నాకు అంత అభిమానం మీరు నన అపార్థం చేసుకోకండి! ఒక్క చూపుతో నేను మిమ్మల్ని ప్రేమించాను. ఇంత కం చెప్పలేను. మీరిప్పుడు పాడలేకపోతే చెప్పం ఇంకోపూట వస్తాను. కానీ నేను మీ పా వినాలి. జీవితంలో కొన్ని కోరుకుంటాం ముస్లిమ్స్ మక్కాకి, మనం కాశీకి వెళ్ళాల కోరుకుంటాం! తాజమహల్‌ని చూడాల కాష్మీర్ షికార్లు కొట్టాలనీ అనుకుంటాం అలాగే నాకూ మీ పాట వినాలనుంది!"

శారదకి ఎలాగో అనిపించింది. ఇదెక్క ఆరాధన! ఇది ఆరాధనకి పరాకాష్ఠ! భక్తుడు దేవతని ఆరాధించినట్టుగా వుంది అనుకుంది....

'నే వస్తానండీ!' ఎంత హఠాత్తుగా వచ్చింద అంత హఠాత్తుగా లేచింది.

'కూర్చోమ్మా!' ఆ అమ్మాయి వెళ నంటే ఎలాగో అనిపించింది.

"లేదు లెండి! మీరు ఆలోచనలో ప పోయారు! ఆలోచిస్తే ఎలా పాడతారు? అంటూ వెళ్ళి పోయింది.

వెన్నెలే వెళ్ళి పోయినట్టుగా అనిపించిం శారదకి.

ఎంత అపూర్వమైన అనుభవం! ఎవ అమ్మాయి. ఎలా వచ్చిందో అలాగే వెళ్ళి పోయింది. ఎక్కడుంటోంది? ఎవరమ్మాయి అన్నీ ప్రశ్నలే!

ఏనాడూ లేనిది ఆ రోజు ఆమె మనస్సులో చికాకు తలెత్తింది. పనిమనిషి, పాల మనిషి వచ్చేశారు అంతలో! మళ్ళీ యాంత్రిక జీవనం ఆ రోజు ఆమె పని మనిషిని కేకలేసింది. దేవత లాటి అమ్మగారు కేకలేస్తోంచే నోరెళ్ళ బెట్టు కుని చూసింది ఆమె. సాయంకాలం యింటికి వచ్చిన పిల్లల్ని కేకలేసింది. ఎప్పుడూ కోపంగా చూడనయినా చూడని తల్లి కోప్పడుతూ వుంటే పిల్లలు విస్తుపోయారు. రాత్రి తొమ్మి దింటికి క్లబ్ నుంచి వచ్చిన భర్తని కేకలేసింది. ఆయన నవ్వేశారు. ఇరవయ్యేళ్ళ సాంసారిక జీవితంలో ఒక కొత్త అనుభవం అన్నారు.

ఆ రాత్రి శారదకి ఒక పట్టాన నిద్రపట్టలేదు. ఎప్పుడో పడుకున్నా అన్నీ కలతే!

.... .... ....

ఎన్నడూ జీవితంలో కల రాలేదు. కలవరింత లేదు....అలాటిది ఓ చల్లని రాత్రి ఓ మధుర స్వప్నం వచ్చింది. అందులో ఓ వెన్నెల వన్నెల వలపుల వయ్యారి. కలకంఠ నాదం విప్పింది. కమ్మగా పాడింది. ప్రేమామృతాభిషేకం చేస్తోన్నట్టుగా చూసింది. పలుకరించి, పరి చయం పెంచుకుని, ప్రణయం సాగించి, పరి ణయం దాకా తీసికెళ్ళాలనుకునే సమయంలో స్వప్న భంగమైంది. నిద్రా భంగంతో పాటు ఆశాభంగం మనస్సుని అధః పాతాళలోకానికి విసిరేసింది.

మళ్ళీ ఆ నిద్ర వచ్చేదెప్పుడు? ఆ కల వరించే దెన్నడు? ఆ కలలో ఆ ప్రేయసి కనిపించి అనుగ్రహించే దెన్నడు?

అలా వుంది శారద మనస్సు....

జ్యోత్స్న ఎవరో తను చెప్పలేదు. నకి తెలుసుకునే అవకాశంలేదు. రాలేదు. ఆ అమ్మాయి ఆమెతో గడిపింది కొద్ది క్షణాలే అయినా అవి జీవితంలో అదృష్టం తొంగి చూసిన మధురక్షణాలు! జ్యోత్స్నని చూడా లని, చిలిపిగా, వలపులు విసిరినట్టుగా ఆ అమ్మాయి మాటాడే మాటలు వినాలని ఆమె మనస్సు తహ తహ లాడుతోంది.

తన మాటలకి సంగీతం వుందన్నది, కానీ నిజానికి ఆ అమ్మాయి మాటల్లోనే మ్యూజిక్ వుంది. ఎంత మనోమోహనంగా మాట్లాడింది. వారం రోజులు అదే భావం, సాయంకాలం మూడయ్యేసరికల్లా అప్రయ త్నంగా చూపులు తలుపు వైపు మళ్ళే, మనసు గేటు బోల్ట్స్ తీసే చప్పుడు కోసం, తలుపు దాకా నడిచే మృదు పదధ్వని కోసం, తర్వాత సంగీత బద్ధంగా తలుపుపై ప్రే వేలి చివర్ల నినాదం కోసం నిరీక్షించేది.

శారదకి ఆశతో నిట్టూర్చటమే మిగ తోంది.

టీన్ ఏజ్ గడిచిన మరు సంవత్సరమో - ఆ మరుసటి సంవత్సరమో మనసు యిలా 'రావు' కోసం పలవరించేది. ఆయన కోసం మనస్సు చకోరంలా వేచి వేగిపోయే. ఆయన వచ్చి తన వీణని, తన పాటని నవ్వే చిరునవ్వు కోసం, ఊచే తల ఊపు కోసం తన మనస్సు తలపుల తలుపులు తెరి ఉంచేది.

ఆయన ప్రతిరోజు నాన్నగారి కోసం వచ్చే వారు! ఏనాడయినా రాకపోతే ఆ రోజు పున్నమిరేయిఅమావాస్యవచ్చినట్టుగా వుండే. ఎప్పుడూ చిరునవ్వు నవ్వేకళ్ళు, పాలుగారు తున్నట్టుగా వుండే చెక్కిళ్ళు. కాశ్మీర్ కుసుమ పువ్వు లాగా ఎప్పుడూ ఆర్ద్రంగా మెరుస్తూ వుండే పెదాలు, గుండెల్లోకి చొచ్చుక పోయేట్టుగా వుండే చక్కని ముక్కు. రాదారి పడవలాటి మొనతేలినగడ్డం, ప్రణయ కాసారంలాగా స్వచ్ఛంగా కనిపించే చూపుల, వెన్నెల వర్షిస్తున్నట్టుగా వుండే చిరునవ్వు. ఆయన సాన్నిధ్యం ఒక అమృతవాహిని లాగా వుండేది.

ఆయనకీ తనకీ దాదాపు పదేళ్ల వారధి అయినా మనస్సు రాగాలా పన చేసింది— చి రికి అందని చందమామ అయ్యాడు ఆయన. మానసిక సన్యాసం స్వీకరించి, కఠిన బ్రహ్మ చర్య వ్రతం పాటిస్తూ సాంఘిక, సాంస్కృ సేవ చేసే ఆయన తన మనస్సులో ఒక ఆరాధ్య దేవతగా మిగిలాడు.

"శారదా! ప్రేమ వేరు - పెళ్లి వేరు! ఇపుడు మనిషికి ప్రేమ ఒక ఆలంబనం, పెళ్లి ఒక మస్ట్ - ఈ రెండింటికి లంగరు కుదరదు. నువ్వు ఆరాధించావు- ఈ జీవి ధన్యోస్మి అన కున్నాడు. కానీ ఆత్మ ఏనాడో పర మాత్మకి అంకె పడిపోయింది. నువ్వు దాన్ని ఛేదించలేవు. అది నా కిష్టం లేదు కూడా.

పెళ్లి పరమార్థం వేరు. ప్రేమ అర్థం వేరు. రెండు ఒకచోట ఫలిస్తే ఒక మల్లి ఒక నాగ రాజు, ఒక పద్మావతి ఒక జయదేవుడు, లాగా శాశ్వత మూర్తులవుతారు, వారి జీవి తాలు ప్రణయ కావ్యాలవుతాయి. అది అంద రికీ అబ్బే అదృష్టం కాదు.

కాబట్టి నాన్నగారి స్నేహితుడిగా నీఆరాధ కుడిగా నా సలహాఒక్కటి-నాన్నగారు తెచ్చిన సంబంధం- శేషశాయిని పెళ్లి చేసుకో"

తను ఏడ్చింది.

ఆయనకి కన్నీళ్లు కూడా తడవ లేదు.

పెళ్లయి పోయింది... బ్రతుకు యిలా....

'ఏమిటీ ఆలోచనలు' తల విదిలిలించుకుంది శారద.

ఎన్నడూ లేనిది ఎక్కడివీ ఆలోచనలు? ఈ అరుణ రాగాలు ఎక్కడివి?

తన మనస్సుని జ్యోత్స్న ఎంతగా కది లించింది.

ఒక నిర్మలమైన సరస్సు అంత విశాలం గానూ కదిలి పోవటానికి ఒక చిన్న మట్టి బెడ్డ చాలు!

ఒక ఉద్యానవనం నిండుగా మాడి పోవ టానికి ఒక విషవాయువు చాలదా?

జ్యోత్స్న ఎంత పని చేసింది?

ముసురు లాగా కమ్ము కుంటున్న ఆలో చనలని పారద్రోలడానికి సోఫానుంచి లేచింది. చతువుతున్న నవలని పక్కన పెట్టింది. తన బెడ్ రూం లోకి నడిచింది.

ఓ వారగా సమాధిలో వున్న యోగీశ్వ రుడిలా 'వీణ' కనిపించింది. ఇన్నేళ్లుగా ఆ పెట్టె ఏనాడూ తెరవ లేదు. పెళ్లయిన కొత్త ల్లో ఎప్పుడయినా తీరిక దొరికితే వీణ తీగలని సవరించేవి వేళ్లు. భర్త ముఖం చూసి చప్పున స్విచ్ ఆఫ్ చేసిన విద్యుత్తులా ఆగిపోయేవి. వేవిళ్లు. తర్వాత, పిల్లలు పుట్టు కొచ్చారు. బంధానికిప్రతి బంధకాలుగా....

వాళ్లు పెద్దవారయ్యే కొద్దీ తను సంగీతా నికి దూరమవుతూ వచ్చింది. చివరికి 'వీణ' వాళ్ల పాలిటికి స్టేటస్ సింబల్ అయింది. తనకి ఒక మృత చిహ్నంలా కనిపించేది.

అప్పుడప్పుడూ ఆ ఆత్మీయతని ఆ అను రాగాన్ని చంపుకోలేక వీణ సమీపానికి వెళ్లేది తను. బరువెక్కిన మనస్సుతో ఆ పెట్టెని తెరువలేక, నిదురపోతున్న పాపాయి లాగా వున్న ఆ వీణని స్పృశించ లేక నిట్టూర్పులతో తిరిగి వచ్చేది. ఈ మధ్య బొత్తిగా ఆ 'పెట్టెని' పరామర్శించే తీరిక కూడా చిక్కటం లేదు.

వీణ పెట్టెని తెరిచింది - ఆలోచనలని అడ్డ గిస్తూ.

లోపల మార్చ్యురీగదిలో మృతశిశువులాగా వీణ.... చిరునవ్వు మాయకుండా నిద్రపోతున్న చిదానంద యోగిలాటి వీణ.... ముసుగు

కప్పుకున్న హేమంత వేళ్ళు మరీ జూ
కయిన వీణ తీగలని అనుకోకుండా తగిలాయి.
నిదురించే శిశువు స్పర్శకి హఠాత్తుగా మేల్కొని
కెవ్వున కేక పెట్టినట్టు శ్రుతి చేసిన వీణ పలికించి
హిందోళ రాగం.

ఉలికిపడింది శారద....

ఇక్కడా విషాదమేనా?

తన ఎద లోయల్లోనే కాక ఈ వీణ
హృదయవీణ తీగల్లోనూ విషాదమేనా.

"శేష్..."

చప్పట్లు కొడుతూ అభినందించింది
జ్యోత్స్న.

ఆ చప్పుడికి ఉలికిపడ్డటయి తిరిగి చూసిన
శారదకి శరత్ జ్యోత్స్న లాటి జ్యోత్స్న
కనిపించింది.

చిరుగాలికి దూది పింజల్లాటి శరత్ మేఘాలు
చెల్లాచెదరై పోయినట్టుగా శారద మనో
మందిరంలో రక్షక భటుల్లా నిలుచుండి
భయానకమైన పాత స్మృతుల్ని కాపుకాస్తు
తున్న ఆలోచనలు చెల్లా చెదరయ్యాయి.

చిరునవ్వు నవ్వింది.

"మీరు రమ్మని పిలవకుండానే వచ్చి పలికి
నచ్చేశాను!"

"నేను మనసా నిన్ను ప్రతిరోజు స్మరిస్తూనే
ఉన్నాను. నిజం చెప్పాలంటే మనస్సు ఖాళీ
అయినప్పుడల్లా నీ ఊహలే మనస్సుని నింపు
తాయి. రా! రా! ఆ రోజు తొలకరి చినుకుల్లా
హఠాత్తుగా వచ్చావు. తుఫానులా ఆలోచన
లని కురిపించి వెళ్లావు. అంతే! మళ్ళీ నీ పలుకే
లేదు!" ఆత్రమయ్యేట్టుగా, మాటలే మరిచి
పోయినట్టున్న శారద అలా గల గల సెల
యేటి సంగీతంలా, మృదంగ నాదంలా
మాట్లాడటం వింతగావుంది. ఆమె పరిచయస్తులు
ఎవరు విన్నా విస్మయంలోయే వారు.

"ఆలేవారే! నేను రోజూ వస్తూనే ఉన్నాను
మీ గేటు ఎప్పుడూ బోల్ట్ వేసి వుంటుంది.
ఒకసారి వచ్చి వెళ్లాము, మళ్ళీ వస్తానన్నాను
కదా! పౌర్ణమి నాటి వెన్నెల అనుభవించిన
సముద్రం పున్నమి నాటికి పొంగదా! మీరు
తలుపులు తీసి వుంచారా ఏనాడయినా సము
ద్రుడు చెలియలి కట్ట దాకా ఉవ్వెత్తున రంగ
త్తుంగ తరంగ హస్తాలతో వచ్చి వెళ్లి వెళ్ళి
నట్టు వెళ్ళిపోయాము!!" జ్యోత్స్న ముఖంలో
కొద్దిగా విచారం కనిపించింది.


శారద హొత్తుకుంది మనసారా!

జ్యోత్స్న దగ్గరగా వచ్చి "అరె! ఎంతమంచి
వీణ! ఇప్పుడు యివి దొరకవు. తంజావూరు
మంచి తెప్పించారా?"

గర్వంగా తలూపింది శారద.

"ఏమండీ! మీరు వీణ వాయిస్తోంటుగా
ఒక్క ఫొటో అయినా లేదేం?" హఠాత్తుగా
ప్రశ్నించింది.

శారద పెదవి కొరుక్కొని మాధా
నం ఇవ్వలేదు. ఆదో చేదు అనుభవం గుర్తుకు
చేసుకోవటం ఆమెకెంతో యిష్టంలేదు.




"మీరు పాడతారా! యిప్పుడయినా!"

నరాలు తెగిపోయేటంత ఉద్విగ్నత ఇప్పుడు
చూస్తే బి. పి. ఎంత వుంటుంది? హార్ట్ బీటింగ్
ఎంత వుంటుంది. ఇవి రికార్డవుతాయా! తల
ఆడించింది శారద.

"పాడండి!"

గొంతు సవరించుకోబోయింది ఆమె.

"ఒక్క క్షణం ఆగండి!"

ఏమిటో చెప్పమన్నట్టుగా నవ్వింది ఆమె.
"రేపు" మళ్లీ యీ రూపంలో వస్తున్నట్టుగా,
పున్నమి వెన్నెల వెదజల్లుతున్నట్టుగా వుంది
జ్యోత్స్న.

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను!"

"అలాగే!"

"మీ వారినీ ప్రేమిస్తున్నాను!"

ఉలికి పడింది శారద. "ఏమిటి ఈ అపస్వరం!"

"అవునండి! నేను మీ వారిని గాఢంగా
ప్రేమిస్తున్నాను. నన్నూ ఆయన ప్రేమిం
చారు. నేను నీ అనుమతి కోసం వచ్చాను. ఐ జస్ట్
లవ్ హిమ్ ఫర్ లవ్ సేక్. ఏల సలిలంబు పారు?
గాడ్పేల విసరు? నేను అందుకే ప్రేమిస్తున్నా!"

ఒక్క క్షణం వీణపై వేళ్లు బిగుసుకున్నాయి.

"ఏమండీ! నాకు ఆయన అక్కర్లేదు.
ఆయన్ని మీరే అట్టి పెట్టుకోండి. నాకు ఆయన
ప్రేమ కావాలి! ఆయన అనురాగం కావాలి!
ఆయన అక్కర్లేదు. విథౌట్ ఎనీ ఎమోషన్
ఆర్ పేషన్ నేను ఆయన్ని ప్రేమిస్తున్నాను."

తీగ తప్ మని తెగింది. మధ్యవేలు నుంచి
రక్తపు చుక్క వీణతీగ తడిపింది.

"ఇది తప్పా! మనం చంద్రుడిని ప్రేమిం
చమా! మల్లెల్ని ప్రేమించమా! గుళ్లో దేవతని
ప్రేమించి ఆరాధించమా? చెట్లని ప్రేమిం
చమా? మీరు ప్రేమించరూ!"

"జ్యోత్స్నా!" శారద గొంతు బొంగురు
పోయింది

"ప్చ! లాభంలేదు. తారస్థాయిలో సంగీ
తం గతులతో గొంతుక పూడుక పోయినట్టుగా
అలా అయిపోయారేం? ఏమండి, మీ భర్త
మీకు స్వంతమా? తాజమహల్ ఎవరి సొమ్ము?
వెంకటేశ్వరుడు ఎవరి సొత్తు! ఘంటసాల
పాట, కృష్ణశాస్త్రి కవిత ఎవరికి రైట్స్
వున్నాయి—ప్రతి ఒక్కరూ ఆనందించరూ?
ఎంత స్వార్థం మీది!"

శారదకి మతిపోయినట్టుగా వుంది.

"అయితే నే వెళ్లిపోతాను. ఇక మీరేం
పాడతారు! భర్తని - భర్త ప్రేమని ఇతర్లకి
దక్కనివ్వకూడదనే స్వార్థపరులు — మీ సంగీ
తాన్ని అందుకే యిన్నేళ్లుగా పాతిపెట్టారు.
గీతమయినా, వలపు గీతమయినా, సంగీత
మయినా మూగబోతే వ్యర్థమవుతుంది-మీ
సంగీతం, మీ వలపూ వ్యర్థమే!"

ఉలికి పడింది శారద.

"రండి! నాకు బొట్టు పెట్టండి వెళ్లిపో
తాను!"

"జ్యోత్స్నా!" గొంతు పెగుల్చుకుంది
శారద. యోగముద్రలో వున్న రాజయోగి
హృదయనాళం స్పందించినట్టుగా పిలిచింది.

"రండి! మీరు బొట్టు పెట్టుకుని నాకు
బొట్టు పెట్టండి! మీ వారి ప్రేమని జాగ్రత్త
పెట్టుకోండి!"


"జ్యోత్స్నా!"

హఠాత్తుగా వినిపించిన పిలుపుకి జ్యోత్స్న
ఉలికిపడి చూసింది. రాజేష్! అతని దీనవదనం
చూడగానే "అన్నయ్యా!" అంది భయ
విహ్వలత్వంతో.

కొత్తవ్యక్తిని చూచి పైట సవరించి
నిండుగా కప్పుకుంది శారద.

"నేను జ్యోత్స్న అన్నయ్య నండి! నా
పేరు రాజేష్! ఇక్కడ ఏరోనాటిక్స్‌లో పని
చేస్తున్నాను. ఈమె మా చెల్లాయి!" అంటూ
దగ్గరగా వచ్చాడు. జ్యోత్స్న భుజం చుట్టూ
చేతులు వేసి! పద!" అన్నాడు.

"వస్తానండి!" అంటూ వెనుదిరిగింది
జ్యోత్స్న.




శారదకి అంతా అయోమయంగా వుంది. మనస్సు మబ్బుల ఆకాశం లాగా వుంది.

ఒక్క క్షణం ఆగేడు.

"మా జ్యోత్స్నకి మతి సరిగ్గా లేదు—"

అతను పూర్తిగా చెప్పబోయేంతలో "ఆమెకి శృతి లేదు. ఆమె సంగీతానికి గతి లేదు-" అంది జ్యోత్స్న.

"ఈమెకి అయిదేళ్ళ క్రితం పెళ్ళయింది, పెద్దగా చదువుకోలేదని, పాడటానికి రాదని, సంగీతం రాదని యీమెని అతను నెగ్లెక్ట్ చేశాడు. మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు, ఆ వేదనతో ఆ పెలితితో ఈమె యిలా తయారైంది. పాడేవాళ్ళ చుట్టూ తిరుగుతుంది—"

శారదకి మనస్సు తరుక్కుపోయింది. జాలిగా చూసింది.

"మీరు అలా చూడకండి! నేను జైల్లో వున్నాను. మీరే జైలు బయట వున్నారు. అంతే!" అంది జ్యోత్స్న.

పిడుగుపాటుకి చలించినట్టుగా అయింది శారద.

అంతలో శారద భర్త శేషశాయి వచ్చాడు. ఇద్దరు కొత్త వాళ్ళతో మాట్లాడుతున్న భార్య వైపు అదోలా చూశాడు.

"వారు మా వారు శ్రీ శేషశాయి. ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసరుగా పనిచేస్తున్నారు." పరిచయం చేసింది.

"ఏమండీ శారదక్కాయ్! మీవారా?" ఆశ్చర్యంగా అడిగింది జ్యోత్స్న.

అంతలో శేషశాయి వద్దకివెళ్ళి "ఏమండీ! ...రు పాటపాడే వారికి, వీణ వాయించేవారికి ...క్స్ - అదే ఆనందానికి ఇన్‌కం టాక్స్ కడ ...రటా? ఒక వేళ వీణ మూలన వేసి, గొం ...ని గుండెలోనే బంధించేసి, పాట గుండెగొం ...లో కొట్టాడుతున్నా నిలిపివేస్తే - టాక్స్ ...చేస్తారా?" అని అడిగింది.

శేషశాయి కనుబొమ్మలు ధనువులా వం ...యి —

...చప్పున ...త్స్న శారదవద్దకి వెళ్ళింది.

"ఏమండి వీరు మీ వారా! నన్ను మీరు ...ంచాలి! ఇంతకు పూర్వం నేను మీ వారిని ...మిస్తున్నా నన్నాను కదా! ఐ విత్‌డ్రా ...వర్డ్! అయాం సారీ! నేను ఆయన్ని ...మించలేను!" అంది ఆమెకి మాత్రమే వినబడే ...ట్టుగా.

"మీరెలా ప్రేమించారు! నో! నో! నేను ...మ్మను! మీరు మనస్సుని తాకట్టుపెట్టారు ...గా ఆ వీణతో పాటే మీ మనస్సూ ...న్నెళ్ళూ తపస్సమాధిలో వుండిపోయింది ...నా! ఇప్పుడు తీగలు తెగాయి అనా! ...టీయూ-నేను ప్రేమించలేను — ...మీరేం ...మిస్తారు - అతన్ని కరుణించి కనికరించారు ...నా? ఆ బట్టతల - ఆ బానకడుపు - ...దొంగ కళ్ళు — ఆ మసి బారిన ...గాలు — ఆ కురచ ముక్కు, ఆ పొగచూరిన ...ళ్ళు - ఛ! ఛ! మీ ప్రక్కన నుంచునేం ...యినా తగడే! ఎలా భరించావమ్మా ...న్నెళ్ళూ - యీ రసహీనుడిని — ఈ మట్టి ...మ్మని - సంగీత రాక్షసుడని - ఈ లలితగాన ...తకుడిని -" ఆపుకోలేని ఉద్వేగంతో కనుల ...నుంచి ప్రవహించే అశ్రువులతో జ్యోత్స్న ...చరచరా వెళ్ళిపోయింది, అన్నతో కలిసి.

శారద వైపు అదోలా చూశాడు **శేషశాయి!**

ఇరవయ్యేళ్ళుగా అలవాటైన చూపు! ఏ భావమూ ప్రకటించని చూపు. ఏ రాగానీ పలికించలేని మూగ చూపు.

ఏ నాడూ లేనిది శారద మనస్సు కలుక్కుమంది.

'జ్యోత్స్నా! నీకు తెలియదు ఈ ప్రపంచంలో ఎన్నో కుటుంబ చరిత్రలు యిలాగే వుంటాయ్. రసహీనులకి రస స్వరూపులని జత చెయ్యటం విధి విలాసం! ఒకోసారి గుండె విప్పితే ప్రమోగేవి జేగంటలు కాదు విషాద విపంచికలు! నోరు విప్పితే పలికేవి రాగ ఝరులు కావు....బండబారిన గుండెలు పలికే విషాద కావ్యాలు.... రంగు రంగుల చీరల రెప రెపల వెనుక, ఖంగున ప్రమోగే రూపాయల నాట్యాల వెనుక, చిరునవ్వులు చిందే పెదాల వెనుక, తీయగా కబుర్లు చెప్పే మూగ హృదయాల వెనక వినిపించేది కనిపించేది తీవ్రమైన అసంతృప్తి తీరని కోరికలు—హృదయపు అట్టడుగు పొరల్ని స్పృశించలేని అనురాగహీనమైన బ్రతుకులు ఎన్నెన్నో! అవి చరిత్ర చెప్పని కథలు....స్త్రీ మనస్సు విప్పని వ్యథలు....ఆడదాని బ్రతుకులో దాగిన బాధలు....అయినా అవి యీ మగ వారికి ఈ పురుష అహంకారానికి—ఈ పురుష జాతి గొప్పదనానికి తేనెపూసిన కత్తుల మధ్య స్త్రీ చిందించే రాగసుధలు....'

"కాఫీ యిస్తావా!"

ఏ మాత్రం స్పందన లేని గొంతుకతో అడిగాడు శేషశాయి అతనికి అదొక నిత్యకృత్యం. ....సంసారమూ అంతే....సాగరమూ అంతే....

నిట్టూర్చి....మళ్ళీ వీణకి గుడ్డ కప్పి....పెట్టెమూత వేసింది శారద.

భర్త ఆ విషయం ప్రశ్నిస్తాడేమోనని క్షణం కాలు ఎదురు చూసింది ఆమె పిచ్చి మనస్సు.... శేషశాయి ఈజీ చెయిర్‌లో వాలిపోయి శారదని గమనించనేలేదు...

గుండె గొంతులోకి వచ్చింది శారదకి.

ఆ క్షణాన అలాగే తెగిన తీగలతో వీణ శాశ్వత నిద్ర పోయినప్పుడు తన మనో తంత్రులూ మూగవోతే బావుండుననిపించింది ఆమెకి....

అంతలో జీవన సంగీతంలో రాగం తానం పల్లవిలాగా వచ్చేసిన పిల్లలని చూసి ఆమె మనస్సు మళ్ళీ శృతి అందుకుంది... నిశ్శబ్ద సంగీతాన్ని ఆలపించింది. పిల్లల ప్రేమానురాగాలని పలికించే జీవన వీణ మళ్ళీ స్పందించింది, యాంత్రికమైన బ్రతుకులో జీవన సంగీత ఝరి మళ్ళీ మొదలైంది.

తుది మొదలు మధ్య లేని విశ్వవీణ దాంపత్య రాగాలని శృతి కటువుగా శృతి మధురంగా వినిపించసాగింది.